తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం,09.07.2024
పేజీలు : 08

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే అభివృద్ధి

విమర్శలుమాని పాలనపై దృష్టి సారించండి

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హితవు



మేయిన్ 10లో

# డీఈ పై ఫిర్యాదు ఎవరు ఇచ్చారో ?.

- ఊరు పేరు లేని ఆకాశరామన్న పిర్యాదు.
- మానసికంగా ఉన్నతాధికారిని దెబ్బతీసేందుకే ప్రయత్నమా.

**ఆర్మూర్,జూలై 8 ( జనం సాక్షి):**
ఆర్మూర్ విద్యుత్ డివిజనల్ కార్యాలయంలో డిఈ హరిచంద్ నాయక్ పై పలు అవినీతి ఆరోపణలపైఏపీటీఎస్ అధికారులు విచారణ జరిపిన మాట వాస్తవమే..ఆర్మూర్ డివిజన్ ఏఈలు అంటూ ఆకాశరామన్న పేరుతో సిఎండి ఉన్నత అధికారులకు ఫిర్యాదు అందినట్లు తెలిసింది. అసలు అవినీతి ఆరోపణ నిజంగా జరిగితే ఫిర్యాదుదారుడు తన పేరు,తన సంతకం తప్పనిసరిగా జతపరచాలి. ఇదేమీ లేకుండా



ఓ ఉన్నత అధికారిని మానసికంగా దెబ్బ తీయాలనే కుట్ర జరుగుతున్నట్టు తెలిసింది. ఇప్పటికే డిఈ అధికారిపై కొన్ని నెలల క్రితం పలుమార్లు పిర్యాదు అందగా ఎలాంటి అపవాదు లేకుండా బయటపడ్డారని తెలిసింది.కొందరు కావాలనే తప్పుడు అవినీతి ఆరోపణలు,తప్పుడు బ్యాంక్ అకౌంట్ స్టేట్మెంట్ తో కల్పితాలు సృష్టిస్తున్నారని బయట వినిపిస్తుంది.నిక్కచ్చిగా,క్రింది స్థాయి అధికారులను పని విషయంలో పనిచేస్తుండడంతో స్థానచలనం చేసేందుకు ప్రయత్నంలో భాగమేనని ఆ ఉన్నతాధికారి కొందరితో అన్నట్లు తెలిసింది.తప్పుడు కల్పనలు,అవాస్తవాలకు భయపడేది లేదని,నిజ నిరూపణలో భాగంగా ఉన్నతాధికారులకు సహకరించి ఎలాంటి అభియోగం లేకుండా బయటకు వస్తానని పలువురుతో సమాధానం ఇచ్చినట్లు తెలిసింది.



# ప్రతిఇంటా ఇన్నోవేటర్

## పోస్టర్ ఆవిష్కరించిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 8 (జనంసాక్షి)తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమాల పోస్టర్ కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు ఆయా శాఖల జిల్లా అధికారులు సోమవారం ఆవిష్కరించారు.కామారెడ్డి జిల్లా, తెలంగాణ, తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం యొక్క ఫ్లాగీపీస్ ప్రోగ్రామ్ అయిన ఇంటింటా ఇన్నోవేటరీ 2024 6వ ఎడిషన్ ను అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, లోకల్ బాడి శ్రీనివాస్ రెడ్డి,లాంచ్ చేశారు. ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఆవిష్కర్తలు దరకాస్తు చేసుకునే సమయం వచ్చేసిందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ఆవిష్కర్తలు సాధికారత కల్పించడం. లక్ష్యంగా పెట్టుకున్న ఈ కార్యక్రమం తెలంగాణ అంతటా ఆవిష్కరణల కోసం పెంపొందించే వాతావరణాన్ని సృష్టించేందుకు అంకితభావంలో కిలక పాత్ర పోషిస్తుందని అడిషనల్ కలెక్టర్ అన్నారు. ఈ మేరకు ఇంటింటా ఇన్నోవిటర్ 2024 పోస్టర్ ను అడిషనల్ కలెక్టర్ లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.డబ్ల్యూ.ఓ భావయ్య, డి.పి.ఓ శ్రీనివాస్, డి. ఏ. ఓ. భాగ్యలక్ష్మి, డి.ఈ. ఓ.రాజు, డి ఎం అండ్ హెచ్ ఓ. చంద్రశేఖర్, డి. ఎస్. ఈ. డి. ఓ. రజిత,ఈ. డి. ఎం.ప్రవీణ్ కుమార్, టీ. ఎస్. ఐ. సి.కామారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ గగన్ కుమార్ పాల్గొన్నారు.



# మహిళలకు ఆర్థిక స్వావలంబన

- సాధించే దిశగా సింగరేణి చర్యలు
- నిరుద్యోగ యువతులు..మహిళలకు ఉపాధి శిక్షణ..
- సీఎస్ఆర్‌లో భాగంగా జీవనోపాధి కల్పించడానికి

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక ఆర్‌సీఓఎ క్లబ్‌లో సింగరేణి సేవా సమితి రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో నిరుద్యోగ యువతులు..మహిళలకు సామాజిక బాధ్యత, స్వయం ఉపాధి కల్పన (సియస్ఆర్)లో భాగంగా జీవనోపాధి కల్పించటానికి నిర్వహించిన వివిధ వృత్తి శిక్షణ పొందిన మహిళలకు ఖాది గ్రామోద్యోగ మహా విద్యాలయ, రాజేంద్రనగర్ హైద్రాబాద్ వారిచే పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన 255 మందికి ధృవికరణ పత్రాలు, సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతితులుగా ఆర్‌జీ.1 సింగరేణి సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి-శ్రీనివాస్, ఆర్‌జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అభ్యర్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి-శ్రీనివాస్ మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుగుణంగా మహిళలు చైతన్యవంతులు కావాడానికి ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహించటానికి టైలరింగ్, మగ్గం వర్క్స్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర వృత్తి శిక్షణ తరగతులను 2022-23 ఆర్థిక సంవత్సరంలో నిర్వహిస్తున్నామన్నారు.ఇందులో నేర్చుకొని ఉత్తీర్ణత సాధించిన 255 మందికి ధృవీకరణ పత్రాలు, సర్టిఫికెట్స్ అందించామన్నారు.సర్టిఫికెట్స్ పొందినవారు స్వతహాగా షాపులు నెలకొల్పుకుని జీవానోపాది పొందాలని తెలిపారు.అనంతరం జీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు వివిధ ఫ్యాషన్‌తో కూడిన డిజైను తీసుకొనుటకు ఖర్చుకు వెనుకాడటం లేదన్నారు.ఇందులో ప్రధానంగా వివిధ ప్యాషన్‌తో కూడిన కుట్లు అల్లికలు, మగ్గం వర్క్స్, అందంగా అలంకరించటానికి బ్యూటిషియన్ లాంటి

మిగతా 2లో..

## ప్రజావాణి ఫిర్యాదులను

# తక్షణమే పరిష్కరించాలి

**కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 8 (జనం సాక్షి)**
ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. వివిధ మండలాలల నుంచి వచ్చిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణి

మిగతా 2లో..



# ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- గడువు ఆగస్టు-7
- జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్

పెద్దపల్లి,జూలై 08(జనంసాక్షి) : ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు అర్హత కలిగిన మైనార్టీస్ విద్యార్థులు ఆగస్టు 7 లోగా ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసి ఆగస్టు 27 లోపు ఆన్ లైన్ దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయం లో సమర్పించాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్ అండ్ కమీషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలోని మైనారిటీ విద్యార్థులకు ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు పేద మైనార్టీస్ విద్యార్థులువిదేశీ యూనివర్సిటీ లలో చదువుటకు ఇంజనీరింగ్ లో 60 శాతం మార్కులు ఉండి పోస్టు గ్రాడ్యుయేట్ చేయుటకు, పి.జి. లో



60 శాతం మార్కులు వచ్చి డాక్టరేట్ చదువుటకు 2024 జనవరి 1 నుండి 2024 జూలై 31 వరకు విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ తీసుకొన్న మైనార్టీస్ విద్యార్థులకులి

మిగతా 2లో..




## మధ్యాహ్న భోజనం పంపిణి

**పెద్దపల్లి,జూలై 08(జనంసాక్షి) :**
పెద్దపల్లి కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం జరిగే ప్రజావాణి కి వచ్చే అర్జీ దారులకు మధ్యాహ్న భోజనాన్ని అందించడానికి లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ముందుకు వచ్చింది. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష సూచనల మేరకు అదనపు కలెక్టర్ శ్రీ జి వి శ్యామ్ ప్రసాద్ లాల్ లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి వారిని సంప్రదించారు.మూడవ సోమవారం ప్రజావాణి కి హాజరయ్యే వారికి మధ్యాహ్న భోజనం పంపిణీ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్, రామగుండం కార్పొరేటర్ పాల్గొన్నారు.ప్రతీ సోమవారం 250 మందికి భోజనం అందిస్తామని సంవత్సరం మొత్తం కూడా ఈ సేవా కార్యక్రమం కొనసాగుతుందని కావేటీ రాజగోపాల్ అన్నారు.ఈ కార్యక్రమం లయన్ కావేటి రాజగోపాల్, లయన్ బోడకుంట రాంకిషన్, తూం రవీందర్, మీసాల సత్యనారాయణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానమై పెనుభూతమైంది

**భర్త చేతిలో భార్య హతం**



**జగిత్యాల క్రైమ్ (జనంసాక్షి):**జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి మండలంలోని తొంబర రావు పేట గ్రామంలో భర్త చేతిలో భార్య హతమైన సంఘటన మేడిపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పోలీసులు గ్రామస్తుల కథనం ప్రకారం రాయించు లింగం మస్కట్ నుండి ఆదివారం రాగా భార్య లక్ష్మిపై అనుమానంతో రాయించు లక్ష్మిని (45) తన పడక గదిలో త్రాడుతో మెడకు ఉరివేసి ఇనుపపారతో తలపై కొట్టి హత్య చేశాడని తెలిపారు. కాగా మృతురాలికి కొడుకు ఉపాధి నిమిత్తమై విదేశాల్లో ఉన్నారు. కూతురికి వివాహమైంది . మృతురాలి అక్క బింగిసారం విజయ ఫిర్యాదు మేరకు మేడిపల్లి ఎస్సై జి సామ్రాజ్ కేసు నమోదు చేయగా కోరుట్ల ఇన్చార్జ్ సిఐ నిరంజన్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## వ్యవసాయ బావిలో మహిళ మృతదేహం



ముత్తారం (జనంసాక్షి) ముత్తారం మండలం పారుపల్లి గ్రామశివారు లో వ్యవసాయ బావిలో గుర్తుతేలియని మహిళ ను చంపి గోనే సంచిలో కట్టి బావి లో పడేసారు మూట నీటి బయటకు తేలి దుర్వాసన వస్తుంటే గమనించిన స్థానికలు ముత్తారం పోలీస్ స్టేషన్ సమాచారం అందజేసారు సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ ఐ మదుసుదన్ రావు గొనే సంచిని వొడ్డుకు తీసి మూటను విపించగా అది గుర్తు తెలియని మహిళ మృతి దేహం అని గుర్తించారు. మృతి దేహన్ని మంథని మార్చురికి తరలించి కేసు నమోదు చేసి విచారణ చేపడతామని ఎస్ ఐ తెలిపారు



# ఆర్మూర్‌లో విద్యుత్ ప్రజావాణి

**ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్ ఈ రవీందర్.**

**ఆర్మూర్(జనంసాక్షి):**విద్యుత్ వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు విద్యుత్ ప్రజావాణి ప్రతి సోమవారం నిర్వహిస్తున్నామని ఎస్ ఈ రవీందర్ అన్నారు.పట్టణంలోని ఏడీఈ విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ప్రజావాణి నిర్వహణ తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 65 ఫిర్యాదులు అందాయన్నారు.ఇందులో 37 పరిష్కరింపబడగా,28 ఫిర్యాదులు పరిష్కరించాలని అన్నారు.విద్యుత్ లో వోల్టేజి, ట్రాన్స్ఫార్మర్ ఓవర్ లోడ్,గృహజ్యోతికి సంబంధించిన ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. గృహజ్యోతి జీరో బిల్లుల విషయమై మున్సిపల్ కార్యాలయంలో, గ్రామపంచాయతి కార్యాలయంలో సంప్రదించాల్సిందిగా ప్రజలను కోరారు.ఫోన్ పే, గూగుల్ పే ఇతర థర్డ్ పార్టీ యాప్ లలో కాకుండా టిజియన్పిడిసిఎల్ యాప్ డౌన్ లోడ్ చేసుకొని బిల్ డెస్క్ విధానంలో చెల్లింపులు చేయాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం మార్చి నెల నుండి గృహ జ్యోతి పథకం ద్వారా జీరో బిల్లును అమలు చేసిందని,మార్చి కి ముందు పాత బకాయిలను తప్పనిసరిగా చెల్లించాలని గుర్తు చేశారు.

ఉత్తర తెలంగాణకు ఉత్తముల ఎంపిక.

టీఎస్ ఎన్పీడీసీఎల్ విద్యుత్ కంపెనీ ఉద్యోగుల పనితీరును ప్రోత్సహించేందుకు ఉత్తములుగా ఎంపిక చేస్తూ వారిని ప్రోత్సహిస్తుంది. ఏప్రిల్ మే నెలకు గాను ఎస్ ఈ రవీందర్ ఉత్తమ ఎస్ ఈ మూడో స్థానంలో నిలిచినట్లు తెలిపారు.ఆర్మూర్ విద్యుత్ ఏడిఈ జనార్ధన్ శ్రీధర్ ఉత్తర తెలంగాణలో ఉత్తమ ఉద్యోగిగా ద్వితీయ స్థానం,ఆర్మూర్ డివిజన్ పరిధిలోని ముప్కాల్ ఏఈ రవికుమార్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఏఈగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏడిఈ జనార్ధన్ శ్రీధర్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ లు సంజీవ్, పోశెట్టి, సీనియర్ అసిస్టెంట్ సంజీవ్ పాల్గొన్నారు.

# ఓబీ పనులు నిలిపివేసిన స్థానికులు..

**స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆందోళన..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3లో ఓబీ పనులు స్థానికులు నిలిపివేశారు.సోమవారం 12,13వ డివిజన్ల మాజీ కార్పొరేటర్లు చుక్కల శ్రీనివాస్, బాబుమియా నేతృత్వంలో ఓసీపీ-3లో ధర్నా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ రామగుండం-2 డివిజన్ ఓసీపీ-3లో ఆర్వీఆర్ కంపెనీ ఓబీ (మట్టి) పనులు నిర్వహిస్తోంది.ఈ పనుల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉన్నప్పటికి కంపెనీ యాజమాన్యం స్థానికేతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నదన్నారు.స్థానికులకు 80శాతం ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికి..కేవలం 10 నుంచి 20శాతం మాత్రమే స్థానికులు ఈ కంపెనీలో పనులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.మిగతా 80శాతం మంది జార్కండ్, బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు



చెందిన వారిని పనుల్లో తీసుకుంటున్నారని వారు ఆరోపించారు.ప్రభుత్వం ఇచ్చిన జీవో 80 ప్రకారం స్థానిక యువకులకు 80శాతం ఉద్యోగాలు కల్పించాలని శ్రీనివాస్, బాబుమియా డిమాండ్ చేశారు.ఆర్వీఆర్ కంపెనీలో స్థానికేతరులు ఉన్నారని, వారిని వెంటనే తీసివేసి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు కోరారు. లేనియెడల స్థానికులతో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.కాగా, ఓబీ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న స్థానికేతరులను అడ్డుకున్నారు.

## రాఘవులుకు ఘన నివాళులు

**బోధన్, జూలై 8 ( జనంసాక్షి ) :** నిజాంషుగర్ రక్షణ కమిటీ కన్వీనర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఉప్పునూతల రాఘవులు సార్ 5వ వర్ధంతి సందర్భంగా సోమవారం బోధన్ పీఆర్ టియూ భవన్ వద్ద రాఘవులు సార్ చిత్ర పటానికి పూల దండ వేసి ఘన నివాళులు అర్పించారు. రెండు నిముషాలు మౌనం పాటించి రాఘవులు సార్ ఆశయా సాధనకై ముందుకు సాగుతామని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలిపారు. వామపక్ష పార్టీల నాయకులు, నిజాంషుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, జర్నలిస్టులు, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నడపాలని, అక్రమ లే ఆఫ్ ఎత్తివేయాలని సుమారు నాలుగు సంవత్సరాలు బోధన్ కేంద్రం గా అలుపెరుగని పోరాటం నడిపిన వ్యక్తి రాఘవులు సార్ అని కొనియాడారు.నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నడిపితే బోధన్ ప్రాంతం అభివృద్ధి లో జిల్లా లో అగ్రభాగన ఉండేదని ఆశించాడని పోరాటాలు నడిపారని గుర్తు చేసుకున్నారు. నిరంతరం ప్రజల కోసం అలోచించే వ్యక్తులు సమాజంలో



అరుదుగా ఉంటారని అందులో రాఘవులు సార్ అగ్రభాగన ఉంటారని తెలిపారు. తెలంగాణ తోలి ప్రభుత్వం ఉద్యమ ఆకాంక్షలను విస్మరిస్తుంటే ఆవేదన చెందారని, పోరాటలే సమస్యల పరిష్కారానికి మార్గం అని నమ్మి పోరు బాట లో చివరి దాకా నడిచిన చిరస్మరణీయుడు రాఘవులు సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ పీ కన్వీనర్ గోపాల్ రెడ్డి, వామపక్ష పార్టీల నాయకులు పి వరదయ్య, మల్లేష్, గంగాధరప్ప, శంకర్ గౌడ్, ఏశాల గంగాధర్, సురేష్, కంజర భూమయ్య, సుధాకర్, వెంకటేశ్వర్లు, కార్మిక నాయకులు ఉపేందర్, రవి శంకర్ గౌడ్, శ్రీనివాస్, బాలకృష్ణ, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గడ్డం గంగులు, సీనియర్ జర్నలిస్టు బలరామరాజు, విద్యార్థి సంఘాల నాయకులు నాగరాజు, సంజయ్, రాజన్న, పడాల శంకర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

కార్యక్రమాల ద్వారా స్వీకరించారు. ప్రధానంగా విద్య,వైద్య, బిసి,గిరిజన సంక్షేమం, విద్యుత్, పంచాయతీ, పింఛన్లు, ఆపద్బాందు, మున్సిపాలిటీ, ధరణి, మైన్స్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తదితర అంశాలకు సంబంధించి 114 ఫిర్యాదులు అందాయి. అట్టి ఫిర్యాదులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి తో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ క్షుణ్ణంగా పరిశించి పరిష్కరింపదగినవి వెంటనే పరిశీలించాలని, లేని వాటికి తగు ప్రత్యామ్నాయ మార్గం ఫిర్యాదీదారునికి తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ చందర్, డిపిఓ శ్రీనివాసరావు, సిపిఓ రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ముఖ్యమంత్రి ఓవర్ సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం మంజూరు కొరకై ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు.ధరఖాస్తుదారుని కుటుంబ సంవత్సర ఆదాయం 5 లక్షల లోపు ఉండాలని, అమెరికా, యు.కె., ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా దేశాలలోని యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉండాలని, మిగతా అర్హత వివరాలకు వెబ్సైట్ చూడాలని, డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు, తెలంగాణ ఈపాస్. సిగ్ గొ ఇన్ లో ఆగస్టు 7 లోగా ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకొని, సంబందిత సర్టిఫికెట్స్ మూడు జతల జిరాక్స్ ప్రతులతో ఆగస్టు 27వ తేది సాయంత్రం 5 గంటల లోగా జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖ, పెద్దపల్లి కార్యాలయంలో సమర్పించాలని కోరారు.ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల ఉపకార వేతనము/ఆర్థిక సహాయం రెండు విడతలలో, 60 వేల రూపాయల వరకు విమాన చార్జీలు చెల్లించబడతాయని తెలిపారు.

## మహిళలకు ఆర్థిక స్వావలంబన

వాటికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని స్వతహాగా యూనిట్స్ నెలకొల్పుకొని స్వయం ఉపాధి పొందాలని.. జీవానోపాధి మెరుగవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 ఏజియం (పర్సనల్) సిహెచ్ లక్ష్మినారాయణ, సేవా కో-ఆర్డినేటింగ్ ఆఫీసర్ డి.కిరణ్‌బాబు, ఏఐటియుసి జాయింట్ సెక్రటరి రంగు శ్రీను, బొగ్గు గనుల అధికారుల సి.యం.వొ.ఐ.ఎ. సెక్రటరి రావుల దామోదర్, లేడిస్ క్లబ్ సెక్రటరి చిలుక లక్ష్మి-శ్రీనివాస్, సేవ సమితి కో-ఆర్డినేటర్ మేడి తిరుపతి, కమ్యూనికేషన్ సెల్ కో-ఆర్డినేటర్ నగునూరి రవికుమార్, శిక్షకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

### ఆర్ఎఫ్‌సీఎల్‌లో వనమహోత్సవం..

గోదావరిఖని, జనంసాక్షి :పర్యావరణ పరిరక్షణలో అందరు తమ వంతు బాధ్యతగా భాగస్వాములు కావాలని ఆర్ఎఫ్‌సీఎల్ సీజీఎం సుధీర్‌కుమార్ ఝా అన్నారు.సోమవారం ఎరువుల కర్మాగారం ప్రాంగణంలో పండ్ల మొక్కలు, పర్యావరణాన్ని కాపాడే మొక్కలను వనమహోత్సవం కార్యక్రమం భాగంగా మొక్కలను నాటారు.ఆర్ఎఫ్‌సీఎల్ ఉన్నత అధికారులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.



# సింగరేణిలో కలర్ కార్డుల విధానాన్ని ఖండిస్తున్నాం

**జీఎం కార్యాలయం ముందు నిరహార దీక్ష చేపట్టిన ఏఐటీయూసీ**

**తెలంగాణలోని బొగ్గులను సింగరేణికి కేటాయించుకుంటే సమ్మెకి సిద్ధం**



**యైటీంక్లయిన్ కాలని జూలై 08 (జనం సాక్షి):** సింగరేణిలో కలర్ కార్డుల విధా నాన్ని ఖండిస్తున్నామని,బే షరతుగా కలర్ కార్డుల విధానాన్ని రద్దు చేయాలని బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్, కేంద్ర ఉపాధ్యాక్షులు ఎల్. ప్రకాష్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కే. రాజరత్నంలు అన్నారు. సోమవారం జీఎం కార్యాలయం ముందు నిరహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణలోని బొగ్గు గనులు సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో రానున్న ఐదు సంవత్సరాల్లో అనేక గనులు మూత పడిపోతున్నాయని తద్వారా సింగరేణి భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందన్నారు. తెలంగాణకి కొంగు బంగారం అయినటువంటి , మైనింగులో అపార అనుభవం కలిగిన సింగరేణికే గనులు కేటాయించాలని, ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు, మైనింగ్ స్టాఫ్ నాయకుడు చంద్రగిరి సాగర్ మాట్లాడుతూ సింగరేణిలో ఫ్రంట్ లైన్‌లో పనిచేస్తున్న సూపర్వైజర్లకు, కార్మికులకు ఎల్లో, రెడ్ కార్డులు జారీ చేస్తూ కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. నూతన కార్డుల విధానాన్ని వెంటనే బే షరతుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గాన్ని ఇబ్బందుల గురిచేసే ఒక నల్ల చట్టంగా దీన్ని భావిస్తున్నామన్నారు. ఎలాంటి పొరపాట్లు చేయకున్నా సింగరేణి యాజమాన్యం ఎల్లో, రెడ్ కార్డులను జారీ చేస్తూ కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.. గుర్తింపు కార్మిక సంఘాలతో చర్చించకుండా ఈ నూతన కార్డుల విధానాన్ని సింగరేణి యాజమాన్యం ప్రవేశపెట్టడం దుర్మార్గమైన చర్య అని ఈ విధానాన్ని ఏఐటీయూసీగా తీవ్రంగా ఖండించారు. బొగ్గు ఉత్పత్తిలో అగ్రభాగాన నిలుస్తూ లాభాల్లో వాటా తీసుకుంటున్న కార్మికులను వేధించటాన్ని వ్యతిరేకిస్తూ, ఇప్పటికైనా సింగరేణిలో అమలు చేస్తున్న ఎల్లో, రెడ్ కార్డులను తక్షణమే యాజమాన్యం రద్దు చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఈ విషయంపై ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి, బ్రాంచ్ ఉపాధ్యాక్షుడు బీ. అన్నా రావు, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ గంధం సాంబశివరావు నాయకులు. మదన్మోహన్, జాడి మోహన్, పిల్లి రాజేందర్, రమేష్, పిడుగు రమేష్, జాడి ఆంజనేయులు, పుల్లయ్య, పోశన్న, సంపత్ రెడ్డి, సూర్యతేజ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు బాయిలను ప్రైవేటుపరం కాకుండా పోరాటాలు చేస్తాం

**ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్**




**యైటీంక్లయిన్ కాలని జూలై 08 (జనంసాక్షి):** సింగరేణి బొగ్గు బాయిలను ప్రైవేటుపరం కాకుండా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్ అన్నారు. సోమవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ మోడీ సర్కార్ ఆధానీ, అంబానీ లాంటి పెట్టుబడుదారులకు సింగరేణి సంస్థను అప్పగించేందుకు గనులకు వేలంపాట నిర్వహిస్తున్నారని ఆరోపించారు. మన బాయిలు మనకే బొగ్గు సింగరేణి హక్కు అనే నినాదంతో ముందుకెళ్లుతామన్నారు. ఒకవైపు బొగ్గు వేలంపాటకు వ్యతిరేకంగా యూనియన్లు పోరాటం చేస్తుంటే పుండుమీద కారం చల్లినట్లుగా సింగరేణి అధికారులు ఎల్లో కార్డు విధానాన్ని ప్రవేశపెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సింగరేణి కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా నేటి నుండి 12 వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నామని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీకి అనుబంధంగా ఉన్న బీఎంఎస్ సంస్థ సింగరేణిలో చేస్తున్న ఈ పోరాటాలకు కలిసి రావాలన్నారు. ఇప్పటికైనా ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లను ఇబ్బందిపెట్టవద్దని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు ఎల్. ప్రకాష్, కే. రాజరత్నం, బీ. అన్నారావు, గంధం సాంబశివరావు, సీహెచ్.సాగర్, పుల్లయ్య, బీ. రాజేందర్, చైతన్య, బుర్ర తిరుపతి, మదన్‌మోహన్, ఎం.రమేష్, పోచన్న తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ వైయస్ జయంతి వేడుకలు



**యైటీంక్లయిన్ కాలని జూలై 08 (జనంసాక్షి):** పటణ కాం గ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు జరిగాయి. సోమవారం కాలనిలోని నిర్వ హించిన కార్యక్రమానికి పలువు రు హాజరై ఆయన చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జననేత జనం మెచ్చిన నేత జనం కోసమే వచ్చిన నేత డాక్టర్ వైయస్‌యని కొనియాడారు.శత్రువు సైతం చేతులెత్తి మొక్కాలనిపించే మొక్కవోని విజయ సంకల్పం ఆయన సంక్షేమం అభివృద్ధి జోడెద్దులు లాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సేవలందించిన మహానేతయని అన్నారు. కాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీ. రాజేశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెళ్ళీ రాజిరెడ్డి, కార్పొరేటర్ సాగంటి శంకర్, నాయకులు దేవనపల్లి చక్రపాణి, కిసాన్ నాయక్, ఎండి. అన్వర్, వై. తిరుపతి ఎ. రాములు ఎం.రాజు, తిరుపతి రెడ్డి, మోతుకు అవినాష్ ఎం. రాజేశం, సారయ్య నాయక్, అజయ్,శంకర్ తదితరులు పాల్గొన్నారు

## దీన నారాయణలకు అమృత కలశం పంపిణీ

**శ్రీసత్యసాయి సేవాదళ్ ప్రతినిధులు నూక రమేష్**



యైటీంక్లయిన్ కాలని జూలై 08 (జనంసాక్షి): తోటి మనిషికి సేవ అందిం చడంలోనే నిజమైన సంతృ ప్తి ఉందని శ్రీసత్యసాయి సేవాదళ్ ప్రతినిధి, సదా శయ ఫౌండేషన్ సల హాదా రులు నూక రమేష్ అన్నా రు. ఆదివారం రాత్రి 15 మంది నిరుపేద కుటుం బాలకు అమృత కలశం పేరుతో శ్రీసత్యసాయి సేవ దళ్ ప్రతిని ధులు పదివేల రూపాయల విలువైన బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు రమేష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మానవ ధర్మాన్ని, మానవతా విలువలను కాపాడా లన్నారు. మానవ సేవే మాధవ సేవ అని సత్యసాయి చెప్పిన సూక్తులను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా దళ్ ప్రతినిధులు తమ్మిశెట్టి చంద్రప్రకాశ్, మహేందర్ రెడ్డి, లక్ష్మణ్, బుగ్గాజి, శంకరయ్య, బొంకురి మోహన్, యోగి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు జీవనభృతిని అమలు చేయాలి పి రామకృష్ణ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 8 (జనం సాక్షి)**వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం చిత్తశుద్ధితో జీవన భృతిని అమలు చేయాలని ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ కూలీలకు 12000 జీవనభృతిని తక్షణమే చెల్లించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వ్యవసాయ కూలీలతో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు, అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ కూలీలను పట్టించుకోకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోయారని, అందుకే ఎన్నికల్లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం 12000 రూపాయల జీవన బ్రుతిని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. రెక్కాడితే డొక్కాడని వ్యవసాయ కూలీలను అన్నీ పార్టీలు ఓట్ల కోసం మాత్రమే వాడుకుంటున్నారని, వీరి సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని తీవ్రంగా విమర్శించారు. కార్పొరేట్ లకు కేంద్రం కొమ్ము కాస్తుండంతో వ్యవసాయ కూలి రంగం చిన్నా భిన్నం అయ్యిందన్నారు. ప్రధానంగా వ్యవసాయ రంగం యాంత్రికరణతో నిండిపోవడంతో వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయి అన్నమో రామచంద్రా అంటున్నారన్నారు. వ్యవసాయ కూలీలు ఎలాంటి సంక్షేమ పథకాలకు దోచుకోవడం లేదన్నారు. వీరిని కార్మికులుగా గుర్తిస్తే పీఎఫ్, ఈ ఎస్ ఐ లాంటి వసతులు అమలవుతాయన్నారు. వీరికి ప్రమాదాలు జరిగి తే, ప్రాణాలు పోతే నష్టపరిహారం అందే అవకాశం లేదన్నారు. అందుకే వ్యవసాయ కూలీలకు ఇన్సూరెన్స్, పిఎఫ్, లాంటివి కల్పించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉందన్నారు. బీహార్, చత్తీస్‌ఘడ్, పశ్చిమ బెంగాల్ లాంటి చోట్ల నుండి కూలీలు వలస వచ్చి ఇక్కడ వరినాట్లలాంటి పనులు చేస్తుండటంతో వ్యవసాయ కూలీలకు ఉపాధి మొత్తం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం కృషి చేయాలని, లేకుంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు జి. సురేష్, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, ఏ ఐ పి కె ఎస్ జిల్లా అధ్యక్షులు జి.పరమేష్, నాయకులు ఎస్. కిషోర్, ఎ ఐ పి కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు బి. కిషోర్, నాయకులు అంబన్న, గోపాల్, నారాయణ, సామెల్, పె చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా ఫిర్యాదులను పరిశీలించిన

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఆదేశం**



**జగిత్యాల్ బ్యూరో , జూలై 8 ,(జనం సాక్షి)** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# పనులు వేగవంతం తో పూర్తి చేయండి

## ఇన్చార్జ్ ఎంపీడీవో రాజేందర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, జూలై 8,( జనం సాక్షి) విద్యార్థుల మౌలిక వసతుల కల్పనకు పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా చేసి పూర్తి చేయాలని ఎంపీడీఓ రాజేందర్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు సోమవారం నాడు ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి ప్రభుత్వ పాఠశాలను ఎంపీఓ కృపాకర్ తో కలసి సందర్శించారు. టాయిలెట్స్ ను త్వరితగతిన పూర్తి చేయించాలని , తరగతి గదుల్లో విద్యుత్తు లైట్లు అమర్చాలని, కిటికీలు మరమ్మత్తులు ఆదేశించారు. కార్యదర్శి మనోజ్ కుమార్ , ప్రధా నోపాధ్యాయులు శ్రీనివాసులు , హరిప్రసాద్ , లక్కడి నర్సవ్వ నాచుపల్లి రాజకుమార్ , జి పి సిబ్బంది నీరటి రతన్ , సేర గంగాధర్ తదితరులున్నారు.

# మెడికల్ కళాశాల చుట్టూ శుభ్రంగా ఉంచాలి

## మున్సిపల్ చైర్పర్సన్



జూలై 8,( జనం సాక్షి) మెడికల్ కళాశాల చుట్టుపక్కల ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులను మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలను సోమ వారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తరగతి గదులు హాస్టల్ వసతులు ఎలా ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల చుట్టుపక్కల ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అలాగే మంచినీటి సౌకర్యాలు కూడా అందిస్తామని చైర్ పర్సన్ తెలిపారు, ఈ కార్యక్రమంలో, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఎస్ఐ, రవీందర్, పర్వేజ్, జవాన్ వేణు, పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ఇబ్రహీంపట్నం , జూలై 8 ,(జనం సాక్షి) కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వడి నర్సింగ రావు సోమవారం నాడు మం డలంలోని వేములకుర్తి గ్రామంలో గోదావరి పరిసర ప్రాంతాలను , పాఠశాలను సందర్శించారు. ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆర్.ఎం.పి వైద్యులు పెంట లింబాద్రి క్లినిక్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి , సుగుణాకర్ రావు , జలపతి రెడ్డి లు ఉన్నారు.

# ట్రాక్టర్ కేజ్ వీల్స్ తో రోడ్లపైకి వస్తే చట్టపరమైన చర్యలు

## జిల్లా ఎస్పీ సింధు శర్మ




కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 8 (జనం సాక్షి)జిల్లా పోలీస్ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా ఎస్.పి సింధు శర్మ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు,సిసి రోడ్లపై నడిపడం వల్ల రోడ్లు డ్యామేజి అవుతాయాని అలా ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు, సిసి రోడ్లపై నడిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరుగైన సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేసిందని కొందరు ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పని చేయడానికి కేజ్ వీల్స్ను రోడ్లపై ఉపయోగించడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పనుల నిమిత్తం వెళ్ళేటప్పుడు తమ ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో రోడ్లపై నడపవద్దని అలా నడపడం వల్ల రోడ్లు డ్యామేజి అయి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ట్రాక్టర్ కేజ్ వీల్స్ తో రోడ్లపైకి వచ్చే ట్రాక్టర్ యజమానులపై మోటారు వాహన చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని,ఇట్టి విషయాన్ని ట్రాక్టర్ యజమానులు గమనించాలని అన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలి

## భారతీయ విద్యార్థి మోర్చ డిమాండ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి




జూలై 8 (జనం సాక్షి)రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలని భారతీయ విద్యార్థి మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక కార్యాలయంలో బీవీఎం ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ విద్యార్థి మోర్చ జిల్లా అధ్యక్షులు ప్రసన్నకుమార్, ఉపాధ్యక్షులు అర్బస్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 5000 కోట్లపైగా రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పెండింగ్ లో ఉండడం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ ఇవ్వకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు ఆర్థిక స్తోమత లేకపోవడం చదువుకు దూరం అవ్వడం జరిగిందన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడం వలన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా డబ్బులు కడితేనే ఇస్తామని కొన్ని విద్యా సంస్థలు విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నాయని ఆరోపించారు. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు బకాయిలు విడుదల కాకపోవడం విద్యాసంస్థలను మూసి వేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యార్థులకు రావలసిన బకాయిలు విడుదల చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇప్పటివరకు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన ఇప్పుడు జరుగుతున్న ఎంసెట్, నర్సింగ్ విద్యార్థులు పై చదువులకు వెళ్లడానికి వారి యొక్క సర్టిఫికెట్లు లేకపోవడంతో కౌన్సిలింగ్ లకు దూరమవుతున్నారన్నారు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం, ఈ ప్రభుత్వం చేయొద్దని సాధించుకున్న తెలంగాణలో పూర్తిగా విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. జిల్లావ్యాప్తంగా విద్యార్థులకు రావాల్సిన 70కోట్లు పైగా బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులను వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్ లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు కూడా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి యొక్క సర్టిఫికెట్లను విద్యార్థులకు ఇవ్వవలసిందిగా భారతీయ విద్యార్థి మోర్చ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కళ్యాణ్, కార్తీక్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# 61 ఏండ్లు నిండిన విఆర్ఎల వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వాలి



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిది జులై 8 (జనంసాక్షి).గత రాష్ట్ర ప్రభుత్వం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు నియామక పత్రాలు ఇవ్వడానికి జీవోలు జారీ చేశారు.జిఓఎం ఎస్ నెం.81,85 ను గత సంవత్సరం జూలైలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3797 మంది 61 ఏండ్లు పైబడిన విఆర్ఎల వారసులకు నియామక ఉత్తర్వులు జారీ చేయగా, కొందరు కోర్టుకు వెళ్లడంతో అట్టి జీవోలపై స్టే రావడంతో గత ప్రభుత్వం వారసులకు ఉద్యోగాలు ఇవ్వలేదు. గత సంవత్సరం నవంబర్లో హైకోర్టు డివిజన్ బెంచ్ జిఓ నెం 81 పైన గల స్టే ఎత్తివేసి నప్పటికీ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వారి వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వలేదు.గత 7,8 సంవత్సరాలుగా 61 ఏండ్లు దాటిన విఆర్ఎల వారసులకు విద్యార్హతలు ఉండడంతో వారు ఎమ్మార్వో కార్యాలయాలలో సేవలను అందిస్తూన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడానికి వారు కృషి చేస్తున్నారు.రాష్ట్రంలోని 3797 మంది 61 ఏండ్లు నిండిన విఆర్ఎల వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా మారుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 17 మంది విఆర్ఎలు కూడ మరణించారు. జీవో నెం.81,86 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 20666 మంది విఆర్ఎలలో 16758 మందిని వారి విద్య అర్హతలను బట్టి వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. 61 ఏండ్లు పైబడిన విఆర్ఎల వారసులకు నేటి వరకు ప్రభుత్వం ఎలాంటి నియామక ఉత్తర్వులు ఇవ్వలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తహసిల్దార్ కార్యాలయాల్లో గత 10 నెలలుగా 20665 విఆర్ఎలు చేయవలసిన పనులను 3797 మంది నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 61 ఏండ్లు పైబడిన వీఆర్ఏల వారసులకు కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# రాజశేఖర్ రెడ్డి 75 వ జన్మదిన వేడుకలు



ముస్తాబాద్ జులై 8(జనం సాక్షి ) దివంగత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి 75వ పుట్టినరోజు వేడుకలను ముస్తాబాద్ మండల కేంద్రం లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు అమోఘం అని అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో ఆయన రూపొందించిన పథకాలు దేశానికే దిక్సూచీల మారాయని, ముఖ్యంగా రైతులకు ఉచిత విద్యుత్ పథకం, రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ, 104, 108 అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు ఫీజ్ రీ-ఇంబర్సుమెంట్ పథకం ద్వారా పేదలకు ఉన్నత విద్యను అందించడం, అర్హత కలిగిన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం, ఇందిర జల ప్రభ ద్వారా పేదలకు బోర్లు వేయించడం లాంటి అత్యున్నత పథకాలతో దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆత్మ గౌరవాన్ని పెంచి, దేశం మొత్తం గర్వించదగ్గ నాయకుడిగా మన్ననలు పొందాడని కొనియాడారు. వైఎస్ఆర్ రాజకీయాల్లో విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనమని ఎందరో అసాధ్యమనుకున్న పథకాలను సుసాధ్యం చేసిన ఘనత వై.ఎస్.దేనని వారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి లు కొండం రాజిరెడ్డి, మిరియాల్ కార్ శ్రీనివాస్, పెద్దిగారి శ్రీనివాస్, సీనియర్ నాయకులు వుచ్చిడి బాల్ రెడ్డి అగుళ్ళ రాజేశం, కరెడ్ల కొండల్ రెడ్డి, దీటి నర్సింలు, తాళ్ల విజయ్ రెడ్డి, తలారి నర్సయ్య , కొప్పు రమేష్, రంజాన్ నరేష్, మిడిదొడ్డి భాను, శీల ప్రశాంత్ మాధాసు అనిల్, సారగొండ రాంరెడ్డి,తుపాకుల శ్రీనివాస్, తుర్కపల్లి నాగరాజ్, మచ్చ కొండయ్య, బాలసాని శ్రీనివాస్,కదిరే సత్తయ్య,ధికొండ దశరథ్, పోతారం నవీన్, నవీన్, వడ్లకొండ భరత్ , ఈర్ల రాజలింగం,మహేష్ రెడ్డి,తదితరులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తిపాక నిర్మాణానికి అడుగులు

### రిజర్వాయర్ తో పెద్దపల్లి జిల్లాకు మహర్ధశ

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**పెద్దపల్లి,జూలై 08(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో ఎస్సారెస్పీ ఆయకట్టు స్థిరీకరణకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి అడుగులు పడుతు న్నాయి. పతిపాక రిజర్వాయర్ పూర్తి చేస్తేనే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని చెప్పిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ఆ దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఎస్సారెస్పీ ఉన్నత అధికారులతో సోమవారం క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు. పెద్దపల్లి జిల్లా రైతుల చిరకాల స్వప్నం అయిన పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణమే ధ్యేయంగా ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారు. 7.78 టీఎంసీల కెపాసిటితో నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని, దేవికొండ రిజర్వాయర్ నుండి లిఫ్ట్ ద్వారా, గ్రావిటీ కెనాల్ ద్వారా కూడా నీటిని సరఫరా చేసేలా ప్రతిపాదనలు వారం రోజుల్లో తయారు చేయాలని ఆదేశించారు. ఎస్సారెస్పీ సీఈ సుధాకర్ రెడ్డి, ఈఈ సంతు ప్రకాష్ రావు, జెఈ హరీష్, మోతె ప్రాజెక్టు మేనేజర్ కిరణ్ కుమార్ తో చర్చించారు. రిజర్వాయర్ యొక్క మ్యాప్ ను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. దీంతో పెద్దపల్లి జిల్లా రైతాంగంలో ఆశలు చిగురిస్తున్నాయి. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణంపై పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు పట్టు వదలని విక్రమార్కుడు వలే పని చేస్తుండం జిల్లా రైతులకు మేలు చేయనుంది. ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. రేవంత్ రెడ్డి సహకారంతో జిల్లా మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి తీరుతామనే మా సంకల్పం నెరవేరాలని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కర్తలు ఆగస్టు 3 లోగా తమ వివరాలు పంపాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,జూలై 08(జనంసాక్షి) :** ఆగస్టు 3 లోగా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు పంపాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఇంటింటా ఇన్నోవేటర్ 2024 సంవత్సరానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లా డుతూ,లి తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రాం కోసం దరఖాస్తులను స్వీకరి స్తుందని, అన్ని వర్గాలలో ఉన్న ఆవిష్కర్తలు, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణ లలో తమ ప్రతిభను చాటు కునేం దుకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రస్తుత సంవత్సరం కొత్తగా జిల్లాకు ఒకరు చొప్పున 33 మంది యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి నియమిస్తుందని, ఇన్నోవేషన్ మిత్రులుగా జూలై నుంచి సెప్టెంబర్ వరకు సమన్వయకర్తలుగా పని చేసి జిల్లా అధికారులు, పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ ప్రజలతో, విభిన్న వాటాదారులతో నిమగ్నం అవడంలో కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ, విద్యార్థుల, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు , సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలలో ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరించబడతాయని కలెక్టర్ తెలిపారు.ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన ఆవిష్కరణ యొక్క నాలుగు చిత్రాలు(హై రిజల్యూషన్), ఆవిష్కరణ విధులను ప్రదర్శించే రెండు వీడియోలు,100 పదాలలో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను వెంటనే 9100678543 కి వాట్సాప్ చేయాలని కలెక్టర్ తెలిపారు.ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ 3 ఆగస్ట్ అని, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత ప్రతి జిల్లా నుంచి ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి. మాధవి, ఈడిఎం కవిత, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులుప్రకాష్,మునింధర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,జూలై 08(జనంసాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత - అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ , జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీద ారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు.ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన పూరెల్ల లచ్చయ్య గ్రామశివారులోని సర్వే నెంబర్ 133 లో 10 గుంటలు, 160లో 21 గుంటల భూమి మోఖాపై వరి పంట వేసుకుంటున్నామని, పట్టా చేయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయానికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.మడక మాజీ ఎంపీటీసీ ఆవుల ముత్తయ్య సుల్తానాబాద్ నుంచి గుంపుల వరకు ఆర్ అండ్ బి రోడ్డుకు కొన్నిచోట్ల గుంతలు ఉన్నాయని, వాటిని మరమ్మత్తు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ ఆర్ అండ్ బీకి రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉందని, వర్షపు నీటిని మురికి కాలువలోకి మళ్ళించాలని కోరుతూ దరఖాస్తు అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకుని నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ఆడెపు భాగ్యమ్మ తన భర్త ఆడెపు సాంబమూర్తి 2020 జూలై 25న కరోనా కారణంగా చనిపోయారని, కరోనాపరిహారం, వితంతు పెన్షన్ అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అమృత పిల్లల హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్,జూలై 8(జనం సాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపల్ పూసాల రోడ్డులో సోమవారం నూతనంగా ఏర్పాట ుచేసిన అమృత పిల్లల హాస్పిటల్ ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ చిన్న పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆదర్శంగా నిలవాలని సూచించారు.సేవ దృక్పథాన్ని కూడా అలవర్చుకొని క్రమశిక్షణతో వైద్య సేవలను అందిస్తే మంచి పేరు వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన విజయ రమణారావును హాస్పిటల్ నిర్వాహకులు బి రాజు సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, సీనియర్ కాంగ్రెస్ నేతలు ప్రకాష్ రావు, దామోదర్ రావు, అన్నయ్య గౌడ్, అబ్బయ్య గౌడ్, సతీష్ తో పాటు ఆస్పత్రి సిబ్బంది నిర్వాహకులు డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణకు చర్యలు

**సుల్తానాబాద్,జూలై 8(జనంసాక్షి) :** డెంగ్యూ నివారణకు చర్యలు తీసుకుంటున్నట్టు గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అనుదీప్ స్పష్టం చేశారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని తొమ్మిదో వార్డులో వైద్యులు అనుదీప్ ఆదేశాల మేరకు 9వ వార్డును సందర్శించి డెంగ్యూ వ్యాధి నివారణకు స్ప్రే చేశారు. హైదరాబాదులో ఒక వ్యక్తికి జ్వరం రావడంతో కరీంనగర్లో పరీక్ష నిర్వహించగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ అయినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది సూపర్వైజర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకట్ రెడ్డి, ఏఎన్ఎం సరస్వతి, ఆశా కార్యకర్తలు రమాదేవి స్వప్న మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సేవలు చరిత్రలో నిలిచిపోతాయి

### ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు




**సుల్తానాబాద్,జూలై 8(జనంసాక్షి) :** దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చరిత్రలో నిలిచి పోతాయని పెద్దపల్లి ఎమ్మెల్యే విజ య రమణారావు అన్నారు. సోమ వారం స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా పేద ప్రజల సంక్షేమం కోసం రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని కొనియాడారు. నిబద్ధత కలిగిన ప్రజా నాయకుడిగా ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన రాజశేఖర్ రెడ్డి సేవలను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు, ప్రకాష్ రావు,అంతటి అన్నయ్య గౌడ్, రామన్న, రాజలింగం, సతీష్, అబ్బయ్య గౌడ్, సయ్యద్ మస్రత్, , కిషోర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు, స్త్రీలపై జరిగే హింసను నివారించి, వారికి అండగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,జూలై 08(జనంసాక్షి) :** బాలికలు, స్త్రీలపై జరిగే హింస నివారణకు మనమంతా కృషి చేసి వారికి అండగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్త్రీల పై హింస నివారణకు, మహిళా సంరక్షణ చ ట్టాలు తెలుపుతూ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా రూపొందించిన పలు పోస్టర్లను అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ఆవిష్కరించారు.మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181 అందుబాటులో ఉన్నదని, గృహహింస, వరకట్న వేధింపులు, పనిచేసే చోట వేధింపులు, లైంగిక హింస, ఆడపిల్లల అమ్మకం, రవాణా నివారణ కోసం మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181 కు ఫోన్ చేయాలని, మహిళలకు అవసరమైన సలహా, కౌన్సిలింగ్, రక్షణ చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు.సఖీ హింసను నివారించి వారికి అండగా ఉండాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా అధికారులు, సఖీ సెంటర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మినిమం వేజెస్ బోర్డ్ చైర్మన్‌గా నియమితులైన జనక్ ప్రసాద్

### జీఓ విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**గోదావరిఖని, జనంసాక్షి :** 45ఏళ్ల సుదీర్ఘ కార్మిక రంగంలో పనిచేసి సింగరేణిలో సిక్కాలో వెలుగు వెలిగి అనేక కార్మిక హక్కులను సాధించిన ఘనత జనక్ప్రసాద్‌ది అన్నారు. రాజీవ్ గాంధీతో పనిచేసిన అనుభవం కూడా ఆయనకు ఉందని తెలిపారు. రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం అశించి భంగపడ్డ కాంగ్రెస్ పార్టీకి లాయల్‌గా ఉండి, కోల్‌బెల్ట్ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలవటంలో కీలక పాత్ర పోషించారు. 10 ఏళ్లుగా జీతాలు పెరగక ఎదురు చూస్తున్న కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ కార్మికులు వారి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు .నియామకంపై స్పందించిన జనక్ ప్రసాద్ మాట్లాడతూ నియామకం కోసం కృషి చేసిన ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి, కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు, యావత్ కార్మిక లోకానికి ధన్యవాదాలు తెలిపారు.కాగా, తెలంగాణలో ఉన్న అన్ని రంగాల కాంట్రాక్ట్ కార్మికుల కోసం మెరుగైన వేతనాలు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## హుస్సేన్ ప్రాణాలకు రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** ప్రజాపాలన అని చెప్పుకుంటూ అక్రమ నిర్బంధాలు, అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మాజీ మావోయిస్టు నేత మహ్మద్ హుస్సేన్ అరెస్ట్ పై అయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. తక్షణమే డిజిపి ఈ వ్యవహారం పై స్పందించి హుస్సేన్ ఆచూకీ పై ప్రకటన చేయలని డిమాండ్ చేశారు . ఆయన ప్రాణాలకు ఏదైనా జరుగుతే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. 15 ఏళ్లుగా జనజీవన స్రవంతిలో ఉంటున్న సింగరేణి ఉద్యమ నాయకుడు, రచయిత మహ్మద్ హుస్సేన్ అలియాస్ రమాకాంత్ ను పోలీసులు అక్రవంగా అరెస్ట్ చేశారని మానవ హక్కులు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయని పేర్కొన్నారు.

## అనుమతి లేని బేకరీ పై చర్యలు తీసుకోవాలి



**మంథని, (జనంసాక్షి) :** నిబంధనను పాటించని, పరిశుభ్రత లేని ప్రదేశంలో ఉన్న బేకరీ, స్వీట్ హౌస్ ల త యారు చేస్తున్న బట్టి పై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనప కలెక్టర్ అరుణ శ్రీ కి కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. సోమవారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మాచిడి రవితేజ గౌడ్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజయ్య, ఎన్ ఎస్ యు ఐ డివిజన్ అధ్యక్షుడు కెక్కర్ల సందీప్, మాజీ వార్డు సభ్యులు రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లైసెట్టి రాజు అదనపు కలెక్టర్ అరుణశ్రీని కలిసి మంథని పట్టణంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ చౌరస్తా వద్ద గల బేకరీ, స్వీట్ హౌస్ కనీస నియమ నిబంధనలు పాటించకుండా పరిశుభ్రత లేని స్థలంలో ఉన్నాయని వెంటనే వాటి పైన చర్య తీసుకోవాలని వారు కోరారు. కారా?నాలో తయారుచేయు బేకరీ పదార్థములు మంథని బేకరీ షాపులకు చుట్టుపక్క గ్రామాలకు కూడా సరఫరా చేస్తున్నారని, దీనివల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్ గురై మేక మృతి



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన శనిగల రాజయ్య తండ్రి గోపాల్ చెందిన మేక విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది.సోమవారం విలోచవరం గ్రామ శివారులో కలువాల కుంట చెరువు కట్ట అనుకోని గంగా రోడ్డు దగ్గర మేకలు మేత మెస్తుండగా ఫిడర్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద వైర్ కు తగిలి విద్యుత్ షాక్ గురై మేక అక్కడిక్కడే మేక మృతి చెందిదని మేక విలువ 13 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం నుండి నష్ట పరిహారం ఇప్పించి ఆదుకోవాలని బాధితుడు విద్యుత్ అధికారులను కోరారు.

## రహదారి భద్రత ప్రమాణాలు పాటించాలని హెచ్‌కేఆర్‌కు ఆదేశాలు

- ప్రయాణికుల బాధ్యత కూడా హెచ్‌కేఆర్‌దే
- ఎన్టీపీసీ రామగుండం అభివృద్ధికి సహకరించాలి
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్




**రామగుండం, జనంసాక్షి :**ఉత్తర తెలంగాణ జిల్లాలోనే అధిక వాహనాల రద్దీతో ఉండే హైదరాబాద్ నుంచి రామగుండం ప్రధాన రాజీవ్ హైవేను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్‌ఠాగూర్ పలువురు అధికారుల మధ్య పరిశీలించారు.గత పాలకుల ప్రభుత్వంలో హెచ్‌కెఆర్ సంస్థ వారు ప్రజల ప్రయాణికుల ప్రాణాలను గాలి వదిలేసినట్లే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో వదిలేస్తే తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవడం జరుగుతుందని పేర్కొన్నార ు.బసంత్‌నగర్ నుండి గంగానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు డివైడర్ మధ్యలో చెట్లు ఏర్పాటు చేయాలని, సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయడమే కాకుండా రాత్రిపూట వెలుగు ప్రసరించేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్డుపై పేరుకుపోతున్న చెత్తాచెదారం వల్ల ద్విచక్ర వాహనదారుల కళ్ళల్లోకి దుమ్ముచేరి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, మళ్లీ ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఉపేక్షించేది లేదన్నారు.రాజీవ్ హైవేపై ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే స్పందించి వారిని చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తీసుకు వెళ్లేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పలు సందర్భాల్లో చెట్లు విరిగి పడుతున్న సమయంలో వెంటనే రూట్ ను క్లియర్ చేయాలని, తద్వారా ప్రయాణికులకు ప్రయాణ వెసులుబాటు లభిస్తుందని అదేవిధంగా బసంతనగర్ నుండి గోదావరిఖని గంగానగర్ బ్రిడ్జి వరకు రోడ్లకు ఇరువైపులా వనమహోత్సవములో భాగంగా మొక్కలు నాటి ప్రకృతి పచ్చదనానికి రమణీయతకు పాటుపడాలన్నారు. అలాగే ఎన్టిపిసి అధికారులతో మాట్లాడుతూ ఎన్టిపిసి జ్యోతిభవన్ నుండి ఎఫ్సీఐ గౌతమ్‌నగర్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి రోడ్ల కిరువైపులా చెట్లను పెంచాలని, రామగుండం ప్రాంత అభివృద్ధికి ఎన్టీపీసీ యాజమాన్యంతో పాటు ఎఫ్‌సీఐ సింగరేణి జెన్కో వారు పూర్తిస్థాయిలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కమిషనర్, తాసిల్దార్, సిబ్బంది, ఎన్టిపిసి అధికారులతో పాటు విద్యుత్ సిబ్బంది, సంబంధిత ఆయా విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పోలీసు శాఖ, కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు, ప్రముఖ నాయకులు, ఆయా విభాగాల అధ్యక్షులు, తదితరులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద పద్మశాలి కుటుంబాలకు ఆర్థిక సాయం



**హుజూరాబాద్, జులై 8 ( జనం సాక్షి ) :**మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కోమటి రాజేశ్వరి, అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద పద్మశాలి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జిల్లా, మండల శాఖ ఆధ్వర్యంలో 5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. టిఆర్పిఎస్ జిల్లా కో కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, మండల కన్వీనర్ సంగెం సత్యనారాయణలు జీవనాధారం లేని నిరుపేద పద్మశాలి కుటుంబాల పరిస్థితిని రాష్ట్ర నాయకులు బూర మల్లేశం దృష్టికి తీసుకెళ్ళగా ఆయన కాట్రపల్లి గ్రామాన్ని సందర్శించి ఇటీవల మృతి చెందిన కోమటి రాజేశ్వరి కుటుంబానికి 5వేలు, పక్షవాతంతో బాధపడుతూ మంచం నుంచి లేవలేని స్థితిలో ఉన్న కోమటి కనకమ్మ కుటుంబానికి 5వేలు. గత కొన్ని రోజులుగా పక్షవాతంతో బాధపడుతున్న సబ్బని లక్ష్మి కుటుంబానికి 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బూర మల్లేశం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలను త్వరలోనే నిర్వహిస్తామని, పద్మశాలి కులస్తుందరూ ఒకే సంఘం కిందకు తీసుకువచ్చి సంఘాన్ని బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్ర స్థాయిలో ఒకే సంఘం ఏర్పడితే ఆ సంఘం ద్వారా మన పద్మశాలి కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ద్వారా అందాల్సిన నిధులు, సంక్షేమ పథకాలు వచ్చేలా సంఘం పని చేస్తుందని తెలిపారు. ఇకపై పద్మశాలి కుటుంబాలకు తనవంతు సాయశక్తులా సహాయం చేస్తానని, ఎవరు అధైర్య పడొద్దని, పద్మశాలి కులస్తుల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఆడిచర్ల శ్రీనివాస్, టౌన్ కన్వీనర్ ఇప్పలపల్లి చంద్రశేఖర్, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కని సంజయ్ కుమార్, వీణవంక పద్మశాలి సంఘం అధ్యక్షులు వడ్డేపల్లి రాజగోపాల్, హుజురాబాద్ మండల బీసీ నాయకులు, పద్మశాలి కుల బంధువులు కూరపాటి రామచంద్రం, కోమటి శ్రీనివాస్, సబ్బని రమేష్. అల్లి సత్యరాజ్యం, సబ్బని రామస్వామి, సబ్బని కుమారస్వామి, చిలుకమారి రాజమౌళి, భాషబత్తిని విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ , వైస్ ఎంపీపీ కు ఘనంగా సన్మానం



**ముత్తారం( జనంసాక్షి)** ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య, వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు ల పదవి విరమణ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఆలువోజు రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ గుజ్జుల రాజరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు ముత్తారం మండల ప్రజలకు ప్రజాసేవ చేసిన ఎంపిపి , వైస్ ఎంపిపి లకు శుభాకాంక్షలు తెలిపారు .పదవికే వన్నె తెచ్చే వ్యక్తిత్వం వారిదని కొనియాడారు. జీవితంలో మరెన్నో ఉన్నత అవకాశాలు అందిపుచ్చుకోవాలని అన్నారు. వైస్ ఎంపిపి సుధాటి రవీందర్ రావు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం నా అదృష్టం అని, ఎంపిటీసీ నిధులు తెచ్చి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశానని అన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించిననాయకులకు , ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు సల్ల సమ్మయ్య, బేధ సంపత్, అల్లం రవి, అమ్ము కుమార్, రాగుల రాజేశం, రాగుల రవి, తుండ్ల చెందు, దేవునూరి సతీష్, తాత తిరుపతి, కలవేన బాలమల్లు, తూటి లక్ష్మణ్, అంజి, మల్యాల రాజయ్య, పెగూడ స్వామి, అలవోజు రాకేష్, పెయ్యల భాను తోపాటు తదితరులు పాల్గొన్నారు

# దేశానికే ఆదర్శవంతంగా తెలంగాణ పల్లెలు

### ఆఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ది
### రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**రామగుండం, జనంసాక్షి :**దేశానికే ఆదర్శవంతంగా తెలంగాణ పల్లెలను నిలిపిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌దని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. 5ఏళ్ల పదవి కాలం పూర్తి చేసుకున్న అంతర్గాం మండల జెడ్పీటీసీ ఆముల నారాయణ, మండల వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి-మహేందర్ రెడ్డి, పెద్దంపేట ఎంపిటీసి కొలిపాక శరణ్య-మధుకర్ రెడ్డిలను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సోమవారం గోదావరిఖని పట్టణంలోని బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఆత్మీయ సత్కారం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పల్లె ప్రగతి కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి గ్రామానికి వైకుంఠదామం, హరితహారం ద్వారా చేట్లు నాటడం చెత్త సేకరణకు ట్రాక్టర్లను ఏర్పాటు చేసి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకం అందించడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా ప్రజాప్రతినిధులు ఎంతగానో కృషి చేశారన్నారు. దశాబ్ద కాలం తోలి సీఎం కేసీఆర్ గారి పాలనలో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకం అందిందని ప్రజలందరూ తిరిగి కెసిఆర్ గారి నాయకత్వాన్ని కావాలని కోరుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కవచర్ల కృష్ణవేణీ-భూమయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పి.టి.స్వామి, నడిపెల్లి మురళీధరరావు, నారాయణదాసు మారుతి, అచ్చ వేణు, చెలకలపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, అనుముల కళావతి, ఈదునూరి నర్సింగ్, సట్టు శ్రీనివాస్, మహేందర్, ఇరుగురాళ్ల శ్రావణ, కోడి రామకృష్ణ, కల్లి ఓదేలు, మాజీ సర్పంచులు బండారి ప్రవీణ్, ధర్మాజీ, కృష్ణ, తుంగపిండి సతీష్, ధరణి, రాజేష్, కొల్లూరి సతీష్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలి..పెండింగ్ పెట్టవద్దు



### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
### ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ

**కరీంనగర్ బ్యూరో, జులై 08 (జనం సాక్షి)** ప్రజావాణి ఫిర్యాదులను అధికారులు వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఎంతో దూరం నుంచి సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తూ వస్తున్న బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరించారు. స్వయంగా ఒక్కొక్కరి ఫిర్యాదులను పరిశీలించి అప్పటికప్పుడే అధికారులకు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని పెండింగ్లో పెట్టవద్దని, వార వారం ఫిర్యాదులు పరిష్కరించుకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో 39 6 ఫిర్యాదులు వచ్చాయని కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 59, ఆర్డిఓ కార్యాలయానికి 23, సీపీ కార్యాలయానికి 13, డిపిఒ కార్యాలయానికి 16, చిగురుమామిడి తహసిల్దార్ కార్యాలయానికి 24, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి 19, కొత్తపెల్లి తహసిల్దార్ కార్యాలయానికి 17, హుజురాబాద్ కార్యాలయానికి 14, వారధి సొసైటీ కార్యాలయానికి 11 దరఖాస్తులు వచ్చాయి. వీటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థుల నుంచి మొదలు రైతులు, గృహిణులు, యువకులు ఇలా ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. సొంతంగా చేసిన ఆవిష్కరణలను పంపించాలని సూచించారు. ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫోటోలు,100 పదాలు, రెండు నిమిషాలు నిడివి కలిగిన వీడియో, ఆవిష్కర్త పేరు, సెల్ ఫోన్ నంబరు, ప్రస్తుత వృత్తి పూర్తి వివరాలు 9100678543 నంబర్ వాట్సప్ కు పంపించాలని సూచించారు. ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 3 వ తేదీలోగా పంపించాలని పేర్కొన్నారు. వచ్చిన ఆవిష్కరణల్లో ఉత్తమమైనవి ఎంపిక చేసి స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రదర్శిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అంధ విద్యార్థులకు ల్యాప్ టాప్ ల అందజేత తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ నుంచి మంజూరైన లాప్ టాప్ లను ముగ్గురు అంధ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అందజేశారు. మౌనిక, హరీష్, సృజన్ రెడ్డి అనే అంధ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ల్యాప్టాప్ లను అందజేశారు. హుజూరాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, ఏవో సుధాకర్, డీఈఓ జనార్ధన్ రావు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, ఈడియం శ్రీరామ్ శ్రీనివాస్ రెడ్డి, ఇంటింటా ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ మణిదీప్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దంపేట గ్రామంలో ఆర్ అండ్ ఆర్ సర్వే



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పెద్దంపేట గ్రామంలోని పట్టా భూమి 1.12 ఎకరాల భూమి లో ఉన్నటువంటి నివాస గృహాలను సింగరేణి ఓ సి పి త్రి విస్తరణ కొరకై సేకరించుట గాను నోటిఫికేషన్ గెజిట్ విడుదల చేశారు అట్టి గృహాల కుటుంబ సభ్యులకు కొత్త చట్టం ప్రకారం ఆరన్నారు ప్యాకేజీ పరిహారం ఇచ్చుట కొరకై సోమవారం పెద్దంపేట గ్రామంలో ఎస్ ఈ ఎస్ కుటుంబ సభ్యుల సర్వే నిర్వహించారు ఈ సర్వేలో మంథని డిప్యూటీ తాసిల్దార్ సంతోష్, కమన్ పూర్ డిప్యూటీ తాసిల్దార్ కోటేశ్వర్ రావు, రామగిరి ఆర్ ఐ నిహారిక, ఎస్ డి సి ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ సౌమ్య, ఎస్టేట్ ఆఫీసర్ సునీత, రామగిరి మండల తాజా మాజీ సర్పంచ్ చింతపట్ల నాగరాజు నిర్వాసిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు ఫిర్యాదు

**మంథని, (జనంసాక్షి) :** చెరువు శికం స్థలంలో ఎలాంటి గృహ నిర్మాణం అనుమతులు జారీ చేయకూడదని మంథని మండల ప్రజాపరిషత్ అధికారికి పోతారం గ్రామ వాసి వెంకటి వినతి పత్రం సమర్పించారు. సోమవారం మంథని పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ ప్రజావాణి సందర్భంగా మండల ప్రజాపరిషత్ అధికారికి మంథని మండలం పోతారం గ్రామానికి చెందిన వెంకటి, రామ స్వామి గ్రామంలోని రి. నెం 738/2024 రిజిస్ట్రేషన్ రద్దు పరిచి, గ్రామానికి చెందిన చెరువు శిఖం స్థలంలో ఎలాంటి గృహ నిర్మాణం చేయకూడదని, వాటికి సంబంధించి అనుమతులు జారీ చేయరాదని వినతిపత్రం సమర్పించారు. మంథని మండలం నాగారం రెవెన్యూ గ్రామ సర్వేనెంబర్ 230 పోతారం గ్రామపంచాయతీ పరిధిలోని చెరువు శిఖం స్థలం కబ్జాకు గురి కాకుండా సంబంధిత శాఖ సిబ్బందితో సమగ్ర పర్యవేక్షణ జరిపించాలని వారు కోరారు.

## పలు మృతుల కుటుంబాలను పరామర్శించిన
### హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్
### ఓడితల ప్రణవ్ బాబు



**వీణవంక జులై 8 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని చల్లూర్ గ్రామానికి చెందిన ఎండి షకీల్ .మృతి చెందారు.మామిడాలపల్లి గ్రామంలో శీలం వెంకట్ రెడ్డి.కొండ్ర లింగయ్య. ఐల వేనా పోచాలు. సింగ రావేనా తిరుపతి.ఇటీవల మృతి చందగా పలు కుటుంబాలను పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలవేసి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారువారి వెంట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ సాహెబ్ హుస్సేన్. నాయకులు నల్ల కొండల్ రెడ్డి.గూటం హరి ప్రసాద్ రెడ్డి.మ్యాకల ఎల్లారెడ్డి.పంజాల సతీష్.జగన్ రెడ్డి.పత్తి సమ్మి రెడ్డి.తిరుమలేష్. మహేష్.ఎండి ఎజాజ్ పాషా.మధుసూదన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వృద్ధురాలికి ఓ పాజిటివ్ రక్తం అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 8 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన అమృతమ్మ కు కాలు ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్త నిల్వలు రక్తనిధి కేంద్రాలలో లభించక పోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో గ్రామానికి చెందిన భూంపల్లి తిప్పర్తి బాలకృష్ణకు తెలియజేయగానే వెంటనే మానవతా దృక్పథంతో స్పందించి సకాలంలో ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందన్నారు. రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాత బాలకృష్ణకు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరపున అభినందలు తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్న వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కి సంప్రదించాలన్నారు.